# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 110 ప్రకాశం,మంగళవారం 20- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## కందులాపురం -1 స్వర్ణ గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన బ్రహ్మయ్య




**క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా...** కంభం మండలంలోని కందులపురం-1 స్వర్ణ గ్రామమును కంభం మండలందేవరశెట్టి.బ్రహ్మయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య బయోమెట్రిక్ హాజరు, మూమెంట్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, సిబ్బంది వారీగా వారి రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది. మరియు ప్రస్తుతం అమలులో వున్నా సర్వేలు మీద క్షుణ్ణంగా రివ్యూ చేయడం జరిగింది. అనంతరం గ్రామములో జరిగే సర్వేలపై ప్రజలలో అవగాహన కల్పించారు. సిబ్బందికి సహకరించవలసిందిగా ఫీల్డ్ నందు ప్రజలకు తెలియజేయడమైనది.....



**క్రైమ్ కౌంటర్ న్యూస్...**విజయవాడ ధర్నా లో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు జాఫర్ పులి సయ్యద్ ఖలీల్ మీ షేక్ షఫీ ముస్లిం ఐకా వేదిక సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ సంతపేట , షోకత్ తదితరులు పాల్గొన్నారు....

## విధులకు హాజరు కాకపోతే చర్యలు.. ఎంపీడీవో శంకర రావు



**వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి**, మండలం లోనిపోలినేనిపాలెం సచివాలయమును ఎంపీడీవో వై.శంకర రావు సోమవారం తనిఖీ చేశారు. విఆరచవతీతీచ, వెటర్నరీ అసిస్టెంట్ ఆన్ డ్యూటీ లో వున్నారు. డిజిటల్ అసిస్టెంట్ సెలవుపై వెళ్లారు. మిగిలిన సిబ్బంది నిర్ణీత సమయంలో విధులకు హాజరై ఉన్నారు. సిబ్బంది కి కేటాయించిన టార్గెట్స్ పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలు అందరికీ అందించాలని ఆయన పేర్కొన్నారు. విధులకు సక్రమముగా హాజరు కాని సిబ్బంది పై కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు

## అసాంఘిక కార్య కలాపాలు పాల్పడితే కఠిన చర్యలు! పిఎస్పీ బాలసుబ్రమణ్యం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**, పట్టణంలోని టిడ్కో కాలనీలో పోలీసులు సోమవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలోఇళ్లలను తనిఖీ చేశారు. సరైన ధృవ పత్రాలు లేని 95 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మత్తు పదార్థాలు విక్రయం, రౌడీయిజం తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు., అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలను తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐలు అన్వర్ భాషా, మంగరావు, ఎసచవతీతీచ లు శివ నాగరాజు, మహేందర్ నాయక్, సుబ్బారావు, మరిది నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయలశీ. పనితీరు భేష్ విజయవాడ ఠాగూర్ గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన గ్రంథాలయ పరిషత్ బోర్డు మెంబర్ పద్మజ



**ఒంగోలు క్రైమ్‌కౌంటర్ ప్రతినిధి** విజయవాడ ఠాగూర్ గ్రంథాలయాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్తు బోర్డు డైరెక్టర్ పద్మజ ఆకస్మిక తనిఖీ సోమవారంచేశారు. గ్రంథాలయం లో ప్రతి విభాగంలో పరిశీలించి విద్యార్థులతో వారు ఏ ఏ పోటీ పరీక్షలు ప్రిపేర్ అవుతున్నారు అన్ని వసతులు సరిగా ఉన్నవా పుస్తకాలు అందుబాటులో ఉన్నవా అని ప్రతి విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల శిక్షణ వాళ్ళు ఇచ్చిన కంప్యూటర్లు ఆన్ లైన్ క్లాసులు వినటానికి, పరీక్ష రాయటానికి ఎంతో ఉపయోగశీగా ఉన్నాయని విద్యార్థులు తెలియ జేశారు .ఆమె సంతృప్తి వ్యక్తపరచి గ్రంథాలయ అధికారి రమాదేవిని సిబ్బందినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కే. రమాదేవి సిబ్బంది వై ధనలక్ష్మి, ఎం వెంకటేశ్వర్లు, పి.ఫణి బాబు విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాలకు కుర్చీలు బహుకరణ

**వలేటివారిపాలెం, క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి** మాల్యాద్రి,మండలం లోని నలదలపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పోకూరు గ్రామానికి చెందిన ఇంటూరి కృష్ణ పదివేల రూపాయల విలువ చేసి పది కుర్చీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరకాయల మాధవరావుకు సోమవారం బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ పాఠశాల వారు అడిగిన వెంటనే మంచి మనసుతో పది కుర్చీలను బహుకరించిన కృష్ణకు పాఠశాల తరఫున ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బుచ్చేశ్వర్ రావు కిజాతీయ సేవా కళా భూషణ్ పురస్కారం



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,.** కళా ద్రుష్టి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎల్. సి. ఇ. ఎస్. ఫౌండేషన్, జాతీయ కార్యదర్శి కె. బుచ్చేశ్వర్ రావు “”జాతీయ సేవా కళారత్న “ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులు డాక్టర్ కొలకలూరి రవిబాబు ,షేక్ సిద్ధాంబీ.,డాక్టర్ మద్దాలి మాధవరావు స్వప్న. .డా.మధురశ్రీనాట్య గురువు సరస్వతి విగ్నేశ్వర కూచిపూడి నాట్యలయం నాట్య గురువు కె. లక్ష్మి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు మురళీకృష్ణ చలపతిరావు బాలునాయక్ నాట్య గురువు తణుకు సాయి మాదవి డాక్టర్ కొలకలూరు రవిబాబు మాట్లాడుతూ బుచ్చేశ్వరరావుచిన్నారుల్లో ఉండే సృజనాత్మకతను వెలికి తీస్తూ మన సంస్కృతి సాంప్రదాయాలను చాటే విధంగా నిర్వహిస్తున్న కూచిపూడి కలలకు ప్రోత్సాహం ఇస్తున్నారనీ అన్నారు. చిన్నారుల్లో ఉండే సృజనాత్మకతను వెలికితీస్తూబుచ్చేశ్వర్ రావు చేస్తున్న సృజనాత్మక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు .తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని అన్నారు .ఉభయ రాష్ట్రాలలో బుచ్చేశ్వర్రావు ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్నలను పొందటం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు.. ప్రతి ఒక్కరు సమాజ సేవ స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. చిన్నారులలో ఉండే సృజన త్మకతను వెలికి తీస్తూ వారిలో ఉండే ఆలోచన పెంపొందించే విధంగాకృషి అన్నారు ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని చెప్పారు. ప్రతి ఒక్కరిలో టాలెంట్ ఉంటుందని వారిని వెలుగు లోకి తీసుకురావడంలో బుచ్చేశ్వర్ రావు కృషి ప్రశంసనీయమని తెలిపారు. అనంతరం ఆయన శాలువను సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

## ఉండవల్లి రాములు దంపతులకు ఘన సన్మానం



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ దాత ఉండవల్లి రాములు పాఠశాల పట్ల తనకున్న మమకారాన్ని చాటుకున్నారు. విద్యార్థుల వసతుల కోసం వారు సుమారు 1,35,000/- రూపాయల విలువైన 103 బెంచీలను, క్రీడల ప్రోత్సాహానికి 5,00,000/- రూపాయల విలువైన బాస్కెట్ బాల్ కోర్టును విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం 30,000/- రూపాయల విలువైన కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు సిబ్బంది ఆధ్వర్యంలో రాములు ,సతీమణిని ఘనంగా సన్మానించారు.

కార్యక్రమ ముఖ్యాంశాలు:

ఘన సన్మానం: పాఠశాల అభివృద్ధికి వారు చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా రాములు దంపతులను శాలువా కప్పి, జ్ఞాపికతో గౌరవించారు.ప్రధానోపాధ్యాయుల ప్రసంగం: “పాఠశాల నుండి వెళ్ళిన విద్యార్థులు మళ్ళీ తిరిగి వచ్చి, తాము చదువుకున్న సంస్థకు ఈ స్థాయిలో సహాయం చేయడం అందరికీ స్ఫూర్తిదాయకం” అని హెడ్మాస్టర్ కొనియాడారు.

కృతజ్ఞతలు: పాఠశాల సిబ్బంది, పీడీలు విద్యార్థులు రాములు కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలనుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి , ఇన్చార్జి హెచచవతీతీచం ఎం రమణయ్య స్టాఫ్ సెక్రెటరీ చిత్తూరు వెంకటేశ్వర్లు పీడీలు ఉప్పుటూరి సుబ్రహ్మణ్యం, మెండా నరసింహం ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, ఆయనతో కలిసి చదువుకున్న 1982-83 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

